సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గార్ల, సెప్టెంబర్ 6 : సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో 62 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. పేదల ఆరోగ్య పరి రక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, సొసైటీ చైర్మన్ దుర్గాప్రసాద్, మండల వ్యవసాయ అధికారి రామారావు పాల్గొన్నారు. 30పడకల వైద్యశాలలో పూర్తిస్థాయి వైద్యసిబ్బందిని నియమించాలని సీపీఎం, సీపీఐ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పుల్లూరు, మర్రిగూడెం సీతంపేట, ముల్కనూర్, కిష్టాపురం గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. పంట నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామారావు, సొసైటీ చైర్మన్ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

చెరువుల మరమ్మతుకు రూ.2కోట్లు

చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

చిన్నగూడూరు, సెప్టెంబర్6 : మండలంలో ముంపునకు గురై, తెగిపోయిన చెరువుల మరమ్మతు అంచనా వ్యయం సుమారు రూ.2కోట్లు ఉంటుందని ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని జయ్యారం పెద్దచెరువు, రామసముద్రం, గుండంరాజుపల్లి పెద్దచెరువు, ఎదల్ల కుంటను పరిశీలించి మాట్లాడారు. నెల రోజుల్లో చెరువుల మరమ్మతు పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సమ్మిరెడ్డి, డీఈ పొట్టయ్య, క్వాలిటీ డీఈ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

To-Let / Rent

★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

- **వరదబాధితులకు రూ.25వేల పరిహారం అందించాలి**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్**

దుబ్బగడ్డ తండాలో బాధితులను ఎమ్మెల్సీ సత్యవతి

డోర్నకల్, సెప్టెంబర్ 6 : 'అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం' అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ వరద బాధితులను ఓదార్చారు. సీరోలు మండలం దుబ్బగడ్డతండాలో వరద బాధితులను శుక్రవారం ఆమె పరామర్శించారు. దుబ్బగడ్డ తండాలో 55 కుటుంబాలు, మోదుగుగడ్డతండాలో 55 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. దుబ్బగడ్డతండా వచ్చిన సత్యవతిని చూసి ప్రజలు బోరున విలపిస్తూ తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, కుటుంబానికి రూ.25వేల నష్ట పరిహారం తక్షణమే అందజేయాలన్నారు. పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారికి రూ.6 లక్షలతో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎవరికీ ఇబ్బంది రాకుండా చూసుకునే బాధ్యత తనదని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ముందే అప్రమత్తమై ఉంటే ఇంత నష్టం జరిగేదేది కాదన్నారు. తన నెల జీతం రూ.2,50,000 వరద బాధితులకు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే మీ అందరికీ హరీశన్న నిత్యావసర సరుకులు అందజేస్తారని చెప్పారు. గిరిజన శాఖ నుంచి కూడా రూ. 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విపత్తు కింద కేంద్ర ప్రభుత్వాన్ని రూ.2వేల కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి అడిగినట్లు తెలిపారు. వరదలో చిక్కుకొని మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. వరదల్లో సర్టిఫికెట్లు కొట్టుకుపోయిన వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వమే అందజేయాలన్నారు. అనంతరం దుబ్బగడ్డ తండాలో పూర్తిగా ఇల్లు కూలిపోయిన గుగులోత్ మంగమ్మ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. సీరోలు తహసీల్దార్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడి చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు చేరెడ్డి భిక్షంరెడ్డి, కొండపల్లి సీతారాంరెడ్డి, కౌన్సిలర్ బోరగళ్ల శరత్‌బాబు, మాజీ సర్పంచ్ బానోత్ పాండూనాయక్, మాజీ ఎంపీటీసీ కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు సురేశ్‌ప్యాట్నీ, గుగులోత్ వీరన్న, వెంకటయ్య, ఎంపీవో మున్వర్‌భేగ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

నిత్యావసర సరుకులు అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు

కేసముద్రం: నిత్యావసర వస్తువులు అందిస్తున్న ఎస్పీ

డోర్నకల్: నిత్యావసర సరుకులు అందజేస్తునన్న బ్రిలియంట్ హైస్కూల్ యాజమాన్యం

మరిపెడ, సెప్టెంబర్6 : ఆకేరు శివారు గ్రామం ఉల్లెపెల్లిలో శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ సందర్శించారు.ఇంటింటికీ నిత్యావసర సరుకులు చేశారు. అనంతరం పురుషోత్తమాయగూడెం వద్ద దెబ్బతిన్న జాతీయ రహదారి, బ్రిడ్జిని పరిశీలించారు. వెంట నాయకులు నరేశ్‌రెడ్డి, యుగేంధర్‌రెడ్డి ఉన్నారు.

యువత ముందుండాలి

కేసముద్రం, సెప్టెంబర్ 6 : విపత్తుల సమయంలో ప్రజలకు సహాయం అందించడంలో యువత ముందుండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు. సుమారు 125 వరద బాధిత కుటుంబాలకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన నిత్యావసర సరుకులను అందజేశారు. వరదల్లో చిక్కుకున్న వారికి సహాయక చర్యలు అందించిన యువకులు, పోలీసులు, ఎస్సైలు మురళీధర్‌రాజ్, సీఐ సర్వయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రభుకిరణ్‌ను ఎస్పీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోలీసులు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్, కురవి ఎస్సైలు దీపిక, సతీశ్, వ్యాపారులు జున్నుతుల దేవేందర్‌రెడ్డి, యువకులు శివారపు శ్రీధర్, అల్లం గణేశ్, యశ్వంత్, అభిషేక్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ రూరల్: గణపురపు ట్రస్ట్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్, సెప్టెంబర్ 6: దుబ్బగడ్డ తండాలో ఆకేరు వరద బాధితులకు డోర్నకల్ బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా 45 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు. పూర్తిగా ఇల్లు కూలిపోయిన గుగులోత్ మంగమ్మకు రూ. 3వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్సరాబేగం, మన్నెగూడెం హైస్కూల్ సుధాకర్, ఎంపీవో మున్వర్‌బేగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు, సభ్యులు గోపాలవర్మ, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట, సెప్టెంబర్ 6: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని గోపతండాలో రెండు ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యావసర సరుకులు తడిసిపోయి కుటుంబ సభ్యులు ఇబ్బందిపడుతున్నారు విషయం తెలుసుకున్న దేవీలాల్, హరిలాల్ శుక్రవారం రెండు కుంటుబాలకు రూ. 8వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి, సతీశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, సెప్టెంబర్ 6 : మండలంలోని రావిరాల గ్రామంలో వదర బాధితులకు నెల్లికుదురు, తొర్రూరు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మర్సకట్ల అనీల్, బరిగల నారాయణ, ప్రొఫెసర్ ఈసం నారాయణ, డీఐఏ మధార్, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు బండి శ్రీనివాస్, విరాజ్, రఘురాం, మహేందర్, నాగేశ్వర్ రావు, సుధాకర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలి

దంతాలపల్లి, సెప్టెంబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని దాట్ల జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌ను ఆయన సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షానికి పాఠశాలలోని కంప్యూటర్లు, బియ్యం, పాఠ్యపుస్తకాలు, రిజిస్టర్లు తడవగా వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీనివాస్, విజయ్ కుమార్, స్వప్న, రమేశ్, సునీత, ప్రేమ్‌కుమార్, రామయ్య పాల్గొన్నారు.


దాట్లలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో

బస్సును పునరుద్ధరించాలి

రోడ్డుపై విద్యార్థుల నిరసన

నెల్లికుదురు, సెప్టెంబర్ 6 : ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతు చేయించి, మునిగల వీడుకు బస్సు సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థులతో కలిసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షానికి నెల్లికుదురు–మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బంజర నుంచి మునిగలవీడు వరకు రోడ్డు ధ్వంసం కావడంతో ఆర్టీసీ బస్సును రద్దు చేశారని, దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇస్సంపల్లి పవన్, సిద్దు, వంశీ, జీవన్, అమూల్య, శ్వేత, స్నేహిత పాల్గొన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు

కొత్తగూడ : ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణనే ప్రజాపాలనకు నిజమైన అర్థమని, బూటకపు ఎన్‌కౌంటర్లపై హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు సీపీఐ(ఎంఎల్) (మావోయిస్టు) పార్టీకి చెందిన నాయకులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు ప్రకటించాయన్నారు. వాస్తవానికి ఇవి ఎదురుకాల్పులు కావని, పోలీసులే కాల్చి చంపి, ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎన్‌కౌంటర్లు ఉండరాదని మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని, అధికారంలోకి వచ్చాక అందుకు విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పాలనకు స్వస్తి పలికి చట్టాల ప్రకారం పాలన సాగించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొమ్ములవంచలో ఆనకట్ట తూములు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

చెరువులు, కుంటలకు మరమ్మతు చేయిస్తాం

ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నర్సింహులపేట,సెప్టెంబర్ 6: నియోజకవర్గ వ్యాప్తంగా తెగిన చెరువులు, కుంటలకు వెంటనే మరమ్మతు చేయిస్తామని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ, జయపురం, రామన్నగూడెం గ్రామాల్లో తెగిన చెరువులు కుంటలు, కొమ్ములవంచ తూము షెటర్, పాత చెరువు కాలువను పరిశీలించి మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 40 చెరువులు, కుంటలు, రోడ్లు తెగిపోయాయన్నారు. త్వరలోనే మరమ్మతు చేయిస్తామన్నారు. కాగా, ఎమ్మెల్యే వచ్చి చూసి వెళ్లారు కానీ, పంట నష్టం గురించి ఏమీ మాట్లాడలేదని లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఏవో వినయ్‌కుమార్, ఎంపీవో యాకన్న, పంచాయతీ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచారానికి ఆయువుపట్టు యూడైస్ ప్లస్

నెల్లికుదురు, సెప్టెంబర్ 6 : పాఠశాలలకు సంబంధించి సమగ్ర సమాచారానికి ఆయువుపట్టు యూడైస్ ప్లస్ అని మండల నోడల్ ఆఫీసర్ రాందాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యూడైస్ ప్లస్ సైట్ ద్వారా పాఠశాల సమాచారం, సౌకర్యాలు, విద్యార్థుల, ఉపాధ్యాయుల, బోధనేతర సిబ్బంది సమాచారాన్ని నిర్దేశిత సమయంలోపు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఆ సమాచారం ఆధారంగానే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తువులు, మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపులు, అల్పాహారం తదితర సౌకర్యాలు ప్రభుత్వం నుంచి ఉచితంగా అందుతాయన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియను ఈ నెల 8కల్లా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల ఎంఐఎస్ కో ఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ ఉపాధ్యాయులకు యూడైస్ ప్లస్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్‌కుమార్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు భాస్కర్‌రావు, రవి, వీరస్వామి, కవిత, కవిత, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్ పాల్గొన్నారు.

వరద నుంచి తేరుకుంటున్న కార్యాలయాలు

కురవి: ఆరబెట్టిన తడిసిన రికార్డులు

కురవి, సెప్టెంబర్ 6 : ఈ నెల ఒకటి ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం అన్నివర్గాలను అతలాకుతలం చేసింది. శుక్రవారం వాన కాస్త గెరువియ్యడంతో కురవి మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌లో తడిసిన పత్రాలు, రికార్డులను సిబ్బంది ఆరబెట్టారు. గత ఆది వారం తెల్లవారుజామున వరద చుట్టుముట్టడంతో రెండురోజులపాటు సిబ్బంది లోనికి అడుగు కూడా పెట్టలేదు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దంతాలపల్లి, సెప్టెంబర్ 6 : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మండలంలో దాట్ల జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడు సురేశ్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. కాగా, శుక్రవారం సురేశ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాషా, అనిల్, కవిత పాల్గొన్నారు.

केनरा बैंक Canara Bank
सिंडिकेट Syndicate
మహబూబాబాద్ బ్రాంచి
ఇ.నెం. 4-2-43, మార్వాడి బజార్ రోడ్, మహబూబాబాద్ - 506101, తెలంగాణ

వాహనం వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ద్వారా వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనం కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన /ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన పైన తెలిపిన చిరునామా వద్ద **26.09.2024** న **మ. 3:00 గం.ల నుండి సా. 4:00 గం.ల** వరకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత పేరు	వాహనం వివరణ/ మోడల్	రిజిస్టర్డ్ నెం.	రిజర్వు ధర (రూ.లో)
1	కత్తుల శిరీష, భర్త: రాజశేఖర్	FORCETRAXKARGOKINGSTARFM2.0 CR30001+D (4*2) BSIV	TS 26 T 5599	1,20,000/-

1. కెనరా బ్యాంక్ పేరున రిజర్వు ధరలో 10% బయానా DD (గెలుపొందని బిడ్డర్లకు వాపసుచేయబడుతుంది) మరియు ఆఫర్ లెటర్‌తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి . **2.** వేలం తేది & సమయం: శాఖ ఆవరణలో **26.09.2024** న **మ. 3:00 గం.ల నుండి సా. 4:00 గం.ల** వరకు. **3.** కొటేషన్ల దాఖలు కొరకు చివరి తేది: **25-09-2024**న సా. **5.00** గం.ల వరకు. **4.** గెలుపొందిన బిడ్డరు **25.09.2024** లోగా నగదు/DD ద్వారా ఆఫరు మొత్తాన్ని చెల్లించాలి, లేని యెడల బయానా మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఎట్టి పరిస్థితులలో వాపసు చేయబడదు. **5.** సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. **6.** కాగోరు బిడ్డరు బిడ్ దరఖాస్తుతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. **7.** ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చుటకు ఆధీకృత అధికారి హక్కును కలిగి ఉన్నారు. **గమనిక:** ఆసక్తి గల బిడ్డరు వాహనంపై ఉన్న గ్యారేజ్ చార్జీలు, ట్యాక్స్‌లు, రిపేర్ చార్జీలు మొదలగువంటి బకాయిలను భరించాల్సి ఉంటుంది. తదుపరి వివరాలకు సంప్రదించండి: **మేనేజర్: 7901618269.**

తేది: 06-09-2024, ప్రదేశం: వరంగల్ **సం./- అభీకృత అధికారి, కెనరా బ్యాంక్**

20 వరకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 6 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశాల కోసం ఈ నెల 20 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మిగిలిన ఉన్న సీట్లకు వాక్ ఇన్ అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని ఉంటే మళ్లీ అవసరం లేదని, ఈ నెల 11 నుంచి 20 వరకు సర్టిపికెట్లతో కళాశాల హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

జీపీ సిబ్బందికి రక్షణ కల్పించాలి

గూడూరు, సెప్టెంబర్ 6 : గ్రామాల్లో పనిచేస్తున్న జీపీ సిబ్బంది, కార్యదర్శులకు రక్షణ కల్పించాలని జీపీ మండల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో వీరాస్వామికి ఆయన చాంబర్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా తదితర అంశాల్లో అధికారుల ఆదేశాల మేరకు తాము పనిచేస్తుంటే..,కొంతమంది తమను కులం పేరుతో దూషిస్తూ దాడులకు ప్రయత్నిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మొయినొద్దీన్, సత్యనారాయణ, వెంకటచారి, శ్రీనివాస్, ముత్తయ్య వీరమల్లు పాల్గొన్నారు.

25న చలో హైదరాబాద్

బయ్యారం, సెప్టెంబర్ 6 : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోశాధికారి గుగులోత్ సూర్యప్రకాశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పలువురు విద్యార్థులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకులాల్లో విద్యార్థులు తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్యా రాజేశ్, వంశీ, వరుణ్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహితులు

గార్ల : ఖమ్మం జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి సర్వంకోల్పోయిన స్నేహితుడి కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అం డగా నిలిచారు. గార్ల మండల కేంద్రం పూట్టకోట బజారుకు చెందిన నరసింహారావు ఖమ్మంలో స్థిరపడ్డాడు. ఇటీవల కురిసిన వర్షాలతో సర్వం కోల్పోయిరోడ్డున ఆయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు రూ.13వేల విలువైన నిత్యావసరాలు,రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో నాగ, రవిశంకర్, తోడేటి శేఖర్, హన్మత్ పాల్గొన్నారు.

తొర్రూరు ఎంపీడీవోగా నర్సింగరావు

పెద్దవంగర(తొర్రూరు): తొర్రూరు ఎంపీడీవోగా నర్సింగరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎంపీడీవో ఖమ్మం జిల్లాకు బదిలీ కాగా, పెద్దవంగర ఎంపీడీవోకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కేసముద్రం సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన నర్సింగరావు తొర్రూరు ఎంపీడీవోగా నియమించారు.

కేసముద్రం ఎంపీడీవోగా ఉదయశ్రీ..

కేసముద్రం, సెప్టెంబర్ 6 : కేసముద్రం మండల ఎంపీడీవోగా ఉదయశ్రీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గార్ల సూపరింటెండెంట్‌గా పని చేస